# నాదబ్రహ్మానందయోగీ

నాదబ్రహ్మానందయోగీ వీడు
వేదాంతసారము వినిచే బైరాగీ
రాజసంబు దు:ఖదమురా ఘన
రాజయోగమార్గమే సౌఖ్యమురా ||నాద||

చిత్తశుద్ధి కల్గియుండు భక్తి
జేరి సద్గురు నీవు సేవించుచుండు ||నాద||

మత్తత్వము లేక యుండు - స
మస్తమింద్రజాలమంచూరకుండు
పెద్దల నిందించవలదు ఒరులు
పీడించినా నీవు భీతిల్ల వలదూ ||నాద||

వణిత లేకున్న దు:ఖమురా - కాని
వణిత గల్గెనేని వందదు:ఖమురా - చాల
ధనము గల్గెనేని దాచదు:ఖమురా ||నాద||

పచ్చికుండవంటి మేను - ఇది
చచ్చుగాక ఆత్మ చావ దెన్నడును
విచ్చికుండ వ్రక్కలైనా - లోన
హెచ్చియున్న బయలువిచ్చి రెండౌన ||నాద||